నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12


## ఓటమి భయంతోనే ప్రలోభాలు



సర్పంచ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

7

బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌ల కొనుగోలుకు కాంగ్రెస్ యత్నం

తిప్పికొట్టి పోలీసులకు పట్టించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

పక్కా సాక్ష్యాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం

ఎన్ని కుట్రలు చేసినా కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డి గెలుపును ఆపలేరు

రాష్ట్ర భూగర్భ వనరులు, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి




## ఉపాధి హబ్ రంగారెడ్డి

స్వరాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా దేశ, విదేశీ పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. ఫలితంగా జిల్లా ఉపాధి హబ్‌గా అవతరించింది. ఔటర్ చుట్టూ అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పనతో పారిశ్రామిక ప్రగతి ఎల్లలు లేకుండా విస్తరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'టీఎస్ఐపాస్' రాష్ట్ర పారిశ్రామిక రంగంలో అద్భుతాలను సృష్టిస్తున్నది. కేవలం 9 ఏండ్లలో రంగారెడ్డి జిల్లాలో 47,062.19 కోట్ల పెట్టుబడులతో 1252 పరిశ్రమలు ఏర్పాటవ్వగా, ఏకంగా 5,15,851 మందికి ఉపాధి లభించింది. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానుండటంతో యువతలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- రంగారెడ్డి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)

ప్రపంచ మేటి పరిశ్రమలకు కేరాఫ్..

తొమ్మిదేండ్లలో 1252 పరిశ్రమలు

5, 15, 851 మందికి ఉపాధి

47, 062.19 కోట్ల పెట్టుబడులు

సెంటర్ స్ప్రెడ్..






2018లో శంషాబాద్ లో.. దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో ఎల్బిట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో స్థాపితమైన మొదటి ప్రైవేట్ అన్‌మ్యాన్‌డ్ ఏరియల్ వెహికిల్ (యూఏవీ) యూనిట్



కందుకూరులో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

## జోరుగా.. హుషారుగా..

లోపలి పేజీల్లో..

మన్నెగూడలో మంత్రి హరీశ్‌రావు, కందుకూరులో మంత్రి సబితారెడ్డి పార్టీ శ్రేణులతో సమావేశం

చేవెళ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య ముమ్మర ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరుగా సాగుతున్నది. అన్ని నియోజకవర్గాల్లోనూ గులాబీ శ్రేణులు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ఊరూరా తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన ప్రగతి పనులు, ప్రజా సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పలువురు ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతూ మద్దతు తెలుపుతున్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మన్నెగూడలో జరిగిన బూత్ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పాల్గొని ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. మంత్రి సబితారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో పార్టీ శ్రేణులతో భారీ సమావేశాన్ని నిర్వహించారు. చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఫరూఖ్‌నగర్ మండలంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రచారం నిర్వహించగా.. కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ప్రచారం చేశారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ)



ఇబ్రహీంపట్నం : పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మరిన్ని ప్రభుత్వ బడుల్లో 'ముఖ్యమంత్రి అల్పాహారం' 6